అరటిపై ప్రభావం: వెంకీ పెళ్లి సుబ్బి చావుకు వచ్చినట్లుంది అరటి రైతుల పరిస్థితి. ఎక్కడో అమెరికా ఇరాన్‌పై దాడి చేసి యుద్ధం చేస్తుంటే ఆ ప్రభావం కర్నూలు జిల్లా అరటి రైతులకు తీవ్రంగా పడింది వారి పాలిట శాపంగా మారింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో రైతులు అరటి పంటలు భారీగా సాగు చేస్తున్నారు. నాలుగు నెలల క్రితం కన్ను ఒకటి వెయ్యి నుంచి 2000 ఉండేది. అరటి కోసే కూలీలకు కూడా ఆ ధర సరిపోక రైతులు ఎక్కడపడితే అక్కడ పారవేశారు. ఇంకా కొన్ని అయితే పశువులకు మేతగా వేశారు. ఆ తర్వాత పుంజుకుని టన్ను అరటి 25 వేల వరకు వెళ్ళింది. ఇరాన్ పై అమెరికా దాడి చేయకముందు వరకు ఆ ధర పలికింది. ఖర్చులన్నీ కూడా కరెంటు రైతులకు ఎకరాలు రెండు లక్షలకు పైగా మిగిలేది. గల్ఫ్ యుద్ధంతో ఒక్కసారిగా పడిపోయింది . టన్ను అరటి ధర 10 వేలు కూడా రావడం లేదని, రెండు మూడు రోజుల వివాదిలోని 60 శాతం పైగా ధర పడిపోవడం తప్ప రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్ సహా గల్ఫ్ కంట్రీస్ కి యుద్ధం కారణంగా ఆ దేశాలకి అరటి ఎగుమతులు నిలిచిపోవడంతో ధర పతనమైనట్టు వ్యాపారులు రైతులు చెప్తున్నారు. ధర కోసం వేచి చూస్తే పొలంలోని అరటి మాగిపోయే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

## యుద్ధ ప్రభావంతో ధరల మోత

### గ్యాస్ ధరలు పెరగడంతో పెట్రో ధరలపై ఆందోళన ఇప్పటికిప్పుడు ప్రమాదం లేదని వెల్లడించిన కేంద్రం

న్యూఢిల్లీ,: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మనదేశ నిత్యావసరాలపై తీవ్ర ప్రభావం చూపించబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా పెట్రోల్, గ్యాస్, ఎరువుల దిగుమతులకు ఆటంకం ఏర్పడడంతో, అతి త్వరలోనే వీటి నిల్వలు నిండుకుంటాయని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సంర్భంలో గ్యాస్ ధరలు పెరిగాయి. అలాగే పెట్రో ధరలు పెరుగాయని అంటున్నారు. వీటి ప్రభావంతో నిత్యాసవరాలు కూడా పెరగక తప్పేలా లేదు. ఈ నేపథ్యంలో కేంద్రం స్పందించింది. ముఖ్యంగా పెట్రోల్ ధరలు పెరుగుతాయనే వార్తలను ఖండించింది. కొంతపాలం పాటు నష్టాలను చమురు కంపెనీలు భరిస్తాయని వెల్లడించింది. రాబోయే 6 నుంచి 8 వారాల వరకు ముడి చమురు, శుద్ధి చేసిన పెట్రోల్ నిల్వలు ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. అలాగే ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు కూడా ప్రస్తుతానికి సరిపోతాయని పేర్కొంది. అయితే గ్యాస్ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని 25 రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇంతకు ముందు ఈ వ్యవధి 21 రోజులు ఉండేది. మనదేశంలో సగటున ఒక కుటుంబం ఏడాదికి 7 నుంచి 8 సిలిండర్లను మాత్రమే వినియోగిస్తున్నట్టు కేంద్రం పేర్కొంది. లాగే రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సరిపడా ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయని ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వెల్లడించింది (ఈ।సబిత్గి÷తిళి।స ÷ఔసతిఇ।బ ఎనిటతిజీ). అయితే ప్రస్తుత భౌగోళిక ఉద్రిక్తతలు, గ్యాస్ సరఫరాలో కోత యూరియా ఉత్పత్తులపై ప్రభావం చూపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం 177.31 లక్షల టన్నుల ఎరువులు నిల్వలున్నట్టు తెలిపింది. వాటిల్లో 59.30 లక్షల టన్నుల యూరియా, 25.13 లక్షల టన్నుల డీఏపీ, 55.87 లక్షల టన్నుల ఎన్‌పీకేఎస్ నిల్వలున్నాయని పేర్కొంది.

## ఏపీకి కొత్త సీఎం ప్రచారం...

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించడం కష్టమే. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో అంతా సాఫీగా సాగుతున్నట్లు కనిపిస్తున్నా, తెరవెనుక జరుగుతున్న సోషల్ మీడియా ప్రచారం మాత్రం పొలిటికల్ సెగలు పుట్టిస్తోంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో ఢిల్లీ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తారని, రాష్ట్ర పగ్గాలను తనయుడు లోకేష్‌కో లేదా మిత్రపక్ష నాయకుడు పవన్ కల్యాణ్‌కో అప్పగిస్తారనే విశ్లేషణలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వానికి చంద్రబాబు కీలక మద్దతుదారుగా ఉండటంతో, ఆయనకు ఢిల్లీలో సముచిత స్థానం దక్కుతుందనేది కొందరి అంచనా. ఒకవేళ బాబు జాతీయ రాజకీయాలకు షిఫ్ట్ అయితే, రాష్ట్రంలో కొత్త నాయకత్వం అనివార్యమవుతుంది. అయితే, టీడీపీకి అసెంబ్లీలో స్పష్టమైన మెజారిటీ ఉన్నందున, సహజంగానే చంద్రబాబు తన వారసుడిగా నారా లోకేష్‌ను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టాలని భావిస్తారు. ఇప్పటికే లోకేష్ పరిపాలనలో చురుగ్గా ఉంటూ తనదైన ముద్ర వేస్తుండటం ఈ వాదనకు బలాన్నిస్తోంది. మరోవైపు, పవన్ కల్యాణ్ సీఎం కావాలనే డిమాండ్ ఆయన అభిమానుల నుంచే కాకుండా, ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ వంటి వారి వ్యాఖ్యల ద్వారా కూడా చర్చకు వస్తోంది. రాజకీయాల్లో ఏదీ అసాధ్యం కాదు అన్న సూత్రాన్ని నమ్మేవారు పవన్ సీఎం అయ్యే అవకాశాలను కొట్టిపారేయడం లేదు. కూటమి గెలుపులో పవన్ పోషించిన కీలక పాత్రను దృష్టిలో ఉంచుకుని, చంద్రబాబు పెద్దమనసుతో ఆయనకు అవకాశం ఇస్తారా? అన్నది ఒక పెద్ద ప్రశ్న. అయితే, ఇది జరగాలంటే టీడీపీ ఎమ్మెల్యేల మద్దతు, ఆ పార్టీ అంతర్గత అంగీకారం తప్పనిసరి. చంద్రబాబు వంటి అనుభవజ్ఞుడైన నేత రాష్ట్రం నుంచి తప్పుకుంటే కూటమిలో నాయకత్వ సమస్య తలెత్తే ప్రమాదం ఉందన్న అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక , అభివృద్ధి సవాళ్లను ఎదుర్కోవాలంటే బాబు అనుభవం అత్యవసరం. కేవలం వారసత్వం కోసమో లేదా మిత్రపక్షాల కోసమో సీఎం పదవిని వదులుకోవడం అంత సులభమైన నిర్ణయం కాకపోవచ్చు. లోకేష్ మరియు పవన్ మధ్య అధికార పంపిణీ విషయంలో ఏ చిన్న తేడా వచ్చినా అది కూటమి భవిష్యత్తును ప్రభావితం చేయవచ్చు. అసలు కూటమి పార్టీల మధ్య ఈ విషయంపై అధికారికంగా ఎలాంటి చర్చ జరగకపోయినా, ప్రతిపక్షాల విమర్శలు, సోషల్ మీడియా విశ్లేషణలు ప్రజల్లో అయోమయాన్ని కలిగిస్తున్నాయి. బాబు ఢిల్లీకి వెళ్తారా? లోకేష్‌కి పట్టాభిషేకం చేస్తారా? లేక పవన్‌ను సీఎం కుర్చీలో కూర్చోబెట్టి కింగ్ మేకర్‌గా నిలుస్తారా? అన్నది కాలమే నిర్ణయించాలి. ఏది ఏమైనా, ఈ సీఎం కుర్చీ వార్తలు మాత్రం ఏపీ రాజకీయాల్లో కొత్త రకమైన ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి.

### భూ ఆక్రమణలపై పిడి యాక్ట్ ఏమయ్యింది

**దురాక్రమణదారులపై దమ్ముంటే చర్య తీసుకోవాలి**
**గీతం వర్సిటీ భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాల్సిందే**
**సిపిఎ కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్**

విజయవాడ, : అతి పెద్ద భూ దురాక్రణదారు ప్రభుత్వమేనని సిపిఎం విమర్శించింది. ప్రభుత్వ, పేదల భూములాక్రమించిన పెత్తందారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి మంగళవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఓ ప్రకటనను విడుదల చేశారు. భూ అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్ట్ పెడతామని హెచ్చరించిన ముఖ్యమంత్రి భూ దురాక్రమణలకు పాల్పడిన పెత్తందార్లు, కార్పొరేట్లు, ప్రజా ప్రతినిధులపై చర్య తీసుకొని తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు. ' మీ భూమి మీ హక్కు అంటున్న చంద్రబాబు నాయుడు గారు ఆచరణలో 'మీ భూమి మా హక్కు ' అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. అవసరం వున్నా లేకున్నా అభివృద్ధి జపం చేస్తూ వేలాది ఎకరాలను రైతుల నుండి వారి ఇష్టా ఇష్టాలతో నిమిత్తం లేకుండా సర్కార్ బలవంతంగా గుంజుకుంటున్నదని ధ్వజమెత్తారు.

# ఇరాన్‌తో ఎలాంటి డీల్ ఉండదు

### ప్రపంచం నెత్తిన చమురు సంక్షోభం !

చమురు ధరలు దారుణంగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. ఇరాన్‌పై యుద్ధం కారణంగా భారత్ సహా అనేక దేశాలు ఇంధన సమస్యలు ఎదుర్కోబోతున్నాయి. ఇష్టపికే గ్యాస్ ధరలు పెంచేశారు. సిలిండర్‌పై 80 రూపాయాలు పెరిగింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కేవలం గృహ వినయోగ సిలిండర్లనే సరఫరా చేయాలని నిర్ణయించారు. కమర్షియల్ సిలిండర్లపై ఆంక్షలు విధించారు. కేవలం గృహావసరాలకే సరఫరా చేయాలని దేశాలు ఇచ్చారు. ఇకపోతే విదేశాల్లో సైతం కార్ల ఇంధన ధరలు పెరిగాయి. అమెరికాలోనూ గ్యాస్ ధరలతో అక్కడి వారు గగ్గోలు పెడుతున్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం కొనసాగుతున్నది. పది రోజులుగా వరుస దాడులు జరుగుతున్నాయి. ఇది ఇంకెంత కాలం సాగుతుందో చెప్పలేం. మర్మూజ్ జలసంధి మూసివేత కారణంగా చమురు నౌకలు కదిలే పరిస్థితి లేదు. అందుకే యుద్ధంతో భారత్ చమురు దిగుమతులకు ముప్పు ఏర్పడే ప్రమాదం కనిపిస్తున్నది. యూరప్‌లో చమురు ధరలు బ్యారెల్‌కు 20 డాలర్లు పెరిగి 80 డాలర్లకు చేరింది. హోర్మోజ్ జలసంధి కూడా మూతపడితే 100 డాలర్లకు కూడా చేరే ప్రమాదం పొంచి ఉన్నదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సూయిజ్ కాలువ, ఎర్ర సముద్రం నౌకాయానా నికి తీవ్ర అంతరాయం కలుగుతున్నది. దీంతో ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం పడుతున్నది. ఈ మార్గాల్లో భారత్ రోజుకు 26 లక్షల బ్యారెల్ల చమురును దిగుమతి చేసుకుంటుంది. ఒకవేళ బ్యారెల్‌కు 10డాలర్ల చొప్పున పెరిగితే, మొత్తం 15 బిలియన్ డాలర్ల అధిక వ్యయం అవుతుంది. పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ ఒపెక్ ఉత్పత్తిని పెంచవచ్చు.కానీ దీర్ఘకాలికయుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగించే ప్రమాదం ఉన్నది. అంతేకాకుండా గల్ఫ్ దేశాలకు ఆర్థిక నష్టాలు, అమెరికా ప్రతిష్ఠకు విఘాతం కలిగే పరిస్థితులు నెల కొన్నాయి. యుద్ధ వాతావరణంతో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్‌తో పాటు పశ్చిమాసియాలోని ఆర్థిక వ్యవస్థలు, ప్రజల రోజువారీ జీవితాలను సంక్షోభం లోకి నెట్టేలా కనిపిస్తున్నది. ట్రంప్ మూర్ఖపు నిర్ణయం కారణంగా ప్రపంచం మొత్తం ఆర్థిక చక్రబంధంలో ఇరుక్కోవాలసి వస్తోంది. చమురు సరఫరా మార్గాల్లో అంతరాయల వల్ల వాటి ధరలు విపరీతంగా పెరిగి, దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావం పడుతుంది.చమురు ధరలు పెరగడంతో వాల్‌స్ట్రీట్ 800 పాయింట్లు పడిపోయింది. పెట్రోల్, ఆహారం సహా అన్నింటి ధరలు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులు చమురు కంపెనీలకు లాభాలు తెచ్చిపెట్టవచ్చు. కానీ ప్రజలకు ఇబ్బందులు తప్పవు. అమెరికాకు దేశీయంగా చమురు ఉత్పత్తి ఎక్కువగా ఉండటం కొంత ఉపశమనం కావొచ్చు. కానీ ఇరాన్ బలాన్ని పట్టించుకోకపోతే ఇది ఇరాక్ యుద్ధంలా పెద్ద తప్పుగా మారే ప్రమాదం ఉన్నదనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతున్నది. ఈ యుద్ధంలో అణ్వాయుధాల వినియోగం జరిగినా, రష్యా, చైనా ప్రత్యక్షంగా యుద్ధంలోకి దిగినా అత్యంత ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది. ఈ యుద్ధం వల్ల జపాన్ వంటి ఆసియా దేశాలు అమెరికాపై నమ్మకం కోల్పోయి డాలర్‌కు దూరమయ్యే ప్రమాదం కూడా ఉంటుందనే అభిప్రాయాలు ఉన్నాయి. అమెరికా- ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను తిప్పి కొట్టేందుకు ఇరాన్ చేస్తున్న ప్రతిదాడుల కారణంగానే ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గేలా లేవు. ఇరాన్ తలొగ్గేది లేదని, లొంగిపోయేది లేదని తేల్చి చెప్పింది. ఇరాన్‌ను ధ్వంసం చేసే వరకు ట్రంప్ నిద్రపోయేలా కనిపించడం లేదు. ఇప్పటికే టర్కీ నుంచి దుబాయి వరకు అమెరికాకు చెందిన సైనిక స్థావరాలు, పోర్టులు, చమురు శుద్ధి కేంద్రాలు, విమానాశ్రయాలు ఇలా 27 ప్రాంతాలపై ఇరాను విరుచుకుపడింది. ఇవన్నీ కూడా తక్కువ ఖర్చుతో కూడిన డ్రోన్‌ల ద్వారానే జరిపినట్టు తెలిసింది. రవాణా మార్గాలపై ఈ దాడులు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దుబాయి, సౌదీ అరేబియా కూడా తీవ్రమైన కష్టాల్లో కూరుకుపోయాయి. ఇరాన్ వినియోగిస్తున్న ఆధునిక ఆయుధాలను దుబాయి, సౌదీ అరేబియా బలహీనమైన రక్షణ వ్యవస్థలు దీటుగా ఎదుర్కోలేకపోతున్నాయి.



పెద్ద కంపెనీలు కార్యకలాపాలు నిలిపివేశాయి. దుబాయిలోని 50 లక్షల మంది భారతీయులపైనా ప్రభావం పడుతున్నది. ప్రస్తుత యుద్ధం కారణంగా బ్రిటన్, ఫ్రాన్స్ కాలంలో రూపొందిం చిన పాత సరిహద్దులు కూడా మారిపోయే అవకాశం ఉన్నది. సంక్షోభంగా కారణంగా గల్ఫ్ రాజ్యాల్లో నిరుద్యోగం పెరిగితే ప్రజల్లో అసంతృప్తి వెల్లువెత్తుతుంది. అమెరికా సైన్యం వెనక్కి వెళ్లిపోవాలని ఇరాక్‌లో డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. అమెరికా సైనిక స్థావరాలపై జరిగిన దాడుల పట్ల టర్కీ సంతోషం గానే ఉన్నదని కొందరు భావిస్తున్నారు. యుద్ధ వాతావరణంలో యూరప్ మాటలకే పరిమితమైందని విమర్శలు ఎదుర్కొంటున్నది. భారత్ చౌకైన రష్యా చమురుపై ఆధారపడుతున్నది. చైనా తన వాణిజ్య మార్గాలను, నౌకాశ్రయాలను రక్షించుకునేందుకు ప్రయత్నిస్తున్నది. దాడుల కారణంగా ఇరాన్ ప్రజలు తమ అత్యున్నత నాయకుడిని కోల్పోయారు. ఇరాన్ సైనిక కేంద్రాలపై అమెరికా 1,700 దాడులు చేసింది. ఇరాన్ వ్యూహాత్మకంగా ప్రతిస్పందిస్తున్నది. పర్షియన్ నాగరికతకు చెందిన దీర్ఘ చరిత్ర కారణంగా ప్రజలు ఐక్యంగా నిలుస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ఆ దేశంలో పెద్దగా కల్లోలం కనిపించడంలేదు. రష్యా, చైనా మద్దతుతో యుద్ధం నిలువగలిగితే ప్రపంచానికి అది విజయం అవుతుంది.

# హామీ మేరకు అంగన్‌వాడీలను ఆదుకోవాలి

### జీతాలు పెంచి వెంటనే అమలు చేయాలి
### అంగన్‌వాడీ ప్రతినిధుల డిమాండ్

విజయవాడ: ఇటీవల అంగన్‌వాడీ ఉద్యోగులు మరోమారు కదం తొక్కారు. వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అయితే వారి సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రకటిం చారు. నిజానికి వేతనాలు పెంచుతామని, వారి సమస్యలు పరిష్కరిస్తా మని ప్రతిపక్షంలో ఉండగా టిడిపి హామీలు గుప్పించింది. కానీ కూటమి అధికారంలోకి వచ్చాక నిర్బంధం విధించడం దారుణం. శాంతియుతంగా మహా ధర్నా నిర్వహించి, శిబిరంలోనే నిద్రిస్తున్న వెయ్యిమందికిపైగా మహిళల పట్ల అమానుషంగా వ్యవహరించింది. పిన్నులతో గుచ్చడం, తాళ్లు వేసి, ముసుగుగుడ్డ కప్పి బలవంతంగా వ్యానుల్లో కుక్కడం, బ్యాగులు, సెల్‌ఫోన్లు సైతం తీసుకోనీయకపోవ డం, అరెస్టు చేసి వంద కిలోమీటర్లకు పైగా దూరంలోని ప్రాంతాలకు తరలించడం చూశాం. దీనిపై సిఎం చంద్రబాబు ఎక్కడా కనీసం విచారం ప్రకటించలేదు. అంగన్‌వాడీ ఉద్యోగుల నియామకంలో కాంట్రాక్టర్లు, ఏజెంట్లు వంటి మధ్యవర్తులెవరూ ఉండరు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రెగ్యులర్ ఉద్యోగుల్లో చిట్టచివర ఉన్న వారికి చెల్లించే కనీస వేతనం, డిఎ, ఇతర అలవెన్సులు కలిపి రూ.26 వేలు ఇవ్వాలి. కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ, పెన్షన్ అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత. ఇవేవీ వారికి అమలు చేయడం లేదు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే వేతనం కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని నాటి జగన్‌మో




హన్‌రెడ్డి ప్రభుత్వం మాటమార్చి, అంగన్‌వాడీ ఉద్యమంపై ఎస్మా ప్రయోగించి అప్రతిష్ట పాలైంది. 42 రోజుల సమ్మె అనంతరం సమస్యలపై ఒప్పందం చేసుకుంది. నాటి ఉద్యమానికి మద్దతు ప్రకటించి, మెరుగైన వేతనాలిస్తామని ఊరూవాడా శిబిరాల్లో ప్రకటించిన టిడిపి కూటమి నేతలు ఇప్పటికైనా మాట నిలబెట్టుకోవా లి. చట్టసభా వేదికగా మంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నారు. 2024 జూన్ నుంచి వేతనం పెంచుతామని గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని సైతం కూటమి ప్రభుత్వం అమలు చేయలేదు. తెలంగాణలో రూ.2,150 అధిక వేతనం ఇస్తున్నారు. మరో రూ.5 వేలు పెంచుతామని ఆ రాష్ట్ర మంత్రి ప్రకటించారు. చాలా రాష్టాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారు. ఏడేళ్లుగా వేతనాలు పెరగకపోవడం, ధరలు విపరీతంగా పెరగడంతో జీవనం దుర్భరంగా మారడం, అధికారంలోకి వచ్చి 22 నెలలైన తరువాత కూడా సర్కారులో చలనం లేకపోవడం వల్లే మహాధర్నాకు దిగామరి అంగన్‌వాడీలు అన్నారు.

## ఫ్యామిలీని రాజకీయాల్లోకి తీసుకురావొద్దు

విజయవాడ, : సాధారణంగా రాజకీయ పార్టీల అధినేతలు.. అధికారంలోకి వచ్చిన తర్వాత, వారి కుటుంబ సభ్యుల హడావుడి ఎక్కువగా ఉంటుందనే మాట వాస్తవం. పార్టీలో, ప్రభుత్వంలో వారి పెత్తనం నడుస్తూ ఉంటుంది. గతంలో ఎందరో రాజకీయ నాయకులు.. ఈ తరహాలో విమర్శలు ఎదుర్కొన్న వారే. తెలంగాణలో 2014 నుంచి 2023 వరకు అధికారంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. కుటుంబ సభ్యుల జోక్యం విషయంలో విమర్శలు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా కుటుంబ సభ్యులకు పదవులు ఇచ్చిన విషయంలో, ప్రతిపక్షాలు అప్పట్లో తీవ్ర స్థాయిలో విమర్శలు చేశాయి. ఇక 2023లో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి విషయంలో కూడా ఇదే తరహాలో విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా కుటుంబ సభ్యుల్లో.. ఆయన సోదరుల పెత్తనం ప్రభుత్వంపై ఎక్కువగా ఉందంటూ ఆరోపణలు వచ్చాయి. ఇక పార్టీ నేతలు కూడా ఏదైనా కావాలంటే వారి వద్దకు వెళుతున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఏపీలో జగన్ అధికారంలో ఉన్న సమయంలో కూడా.. ఇదే తరహాలో ఆరోపణలు వచ్చాయి. వైఎస్ కుటుంబం ప్రభుత్వం పై పెత్తనం చేలాయిస్తుందని, కొంతమంది ఆరోపణలు చేశారు. దీనితో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.. ప్రభుత్వంలో కుటుంబ సభ్యుల జోక్యం విషయంలో కాస్త జాగ్రత్త పడుతున్నారు. కుటుంబ సభ్యులు ఎవరూ.. అమరావతి రాకుండా పవన్ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన నాగబాబుకు కూడా పవన్ కళ్యాణ్.. ఈ అంశానికి సంబంధించి ఓ క్లారిటీ ఇచ్చినట్లు సమాచారం. అనవసరంగా కుటుంబ సభ్యులను అమరావతి తీసుకురావద్దని, సచివాలయానికి గాని, జనసేన పార్టీ కార్యాలయానికి గాని, వారిని దూరంగా ఉంచాలని సూచించారట. అలాగే జనసేన మంత్రులకు కూడా పవన్ కళ్యాణ్ ఇదే తరహాలో స్పష్టమైన సూచనలు చేసినట్లు సమాచారం.

# దిక్కుతోచని శనగ, మక్కరైతులు



## కొనుగోలు కేంద్రాలు లేక ఆందోళన

## ఉన్నతాధికారులకు నివేదించామన్న మార్క్‌ఫెడ్

నిజామాబాద్: జిల్లాలో శనగ, మక్క రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలు పండించినా కొనుగోలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అడ్డికి పావుసేరు అన్నట్లుగా ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకోవాల్సి వస్తోంది. అయితే ఈ సమస్యలపై అధికారుల నుంచి స్పష్టమైన హామీలు రావడం లేదు. శనగ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై ఉన్నతాధికారులకు నివేదికను అందజేశామని మార్క్‌ఫెడ్ డీఎం శశిధర్ అన్నారు. ఎన్‌సీసీ వారి నుంచి అనుమతులు రాగానే కేంద్రాలు ఏర్పాటు చేసి శనగలు కొనుగోలు చేస్తామని చెప్పారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే మద్దతు ధర రూ.5,875 లభిస్తుందనే ఆశతో ఎదురుచూస్తున్న రైతులకు నిరాశ తప్పడంలేదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో గత్యంతరం లేక పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు, కుటుంబ అవసరాల కోసం దళారులకు రూ.4,900 నుంచి రూ.5,300 వరకు విక్రయించి నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనగ పంట సాగు చేయడానికి పెట్టుబడి ఖర్చు ఎక్కువ కావడం, వాతావరణ పరిస్థితులు అనుకూలించక పోవడంతో దిగుబడి తక్కువగా వచ్చి సుమారు ఎకరానికి రూ.5,600 ఖర్చయినట్లు రైతులు చెబుతున్నారు. ప్రభుత్వ మద్దతు ధర లేక నష్టపోతున్నామని వాపోతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేట్‌లో వ్యాపారులు తక్కువ ధర అంటే రూ.5,100లకే అడుగుతున్నారు. ముందుగానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై పంటను సేకరించి ఉంటే ఇబ్బందులు వచ్చేవి కావని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవరూ పట్టించుకోవడం లేదు. తక్కువ ధరకే అమ్మి రైతులు నష్టపోతున్నారు. పంట కోతకు వచ్చే సమయంలోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తేనే రైతులు పంటలు అమ్ముకోగలరని అంటున్నారు. దీంతో రైతులకు శనగ విక్రయాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులు రాజ్యమేలుతున్నారు. రైతులు నిల్వ సౌకర్యం లేక, చేసిన అప్పుల ఒత్తిడితో పంటను అమ్ముకోవాల్సి వస్తున్నది. రైతుల అవసరాలను ఆసరాగా తీసుకుని దళారులు తక్కువ ధరకే శనగలు కొనుగోలు చేసి, సరిహద్దులో ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తున్నారు. అక్కడ ఎక్కువ ధరకు విక్రయించి లాభాలు గడిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి శనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

# రికార్డుల ర్యాపిడో... రోజుకు 10 లక్షల రైడ్లు




హైదరాబాద్ : భారతదేశంలో అతిపెద్ద, అందుబాటు ధరల మొబిలిటీ ప్లాట్‌ఫామ్‌గా ఎదిగిన ర్యాపిడో ఇప్పుడు హైదరాబాద్ నగరంలో మెట్రో ప్రయాణాలకు కీలక భాగస్వామిగా మారుతోంది. నగరంలో ప్రయాణించే ప్రజలు తమ రోజువారీ ప్రయాణాలను సులభంగా పూర్తి చేసుకునేందుకు రాపిడో మొదటి మైలు, చివరి మైలు ప్రయాణాలను కలిపే ముఖ్యమైన సేవగా నిలుస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో రోజుకు సుమారు 1.5 లక్షలకుపైగా రాపిడో రైడ్లు మెట్రో స్టేషన్లతో అనుసంధానమై జరుగుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ప్రయాణికులు తమ ఇంటి నుండి మెట్రో స్టేషన్‌కు చేరుకోవడానికి లేదా మెట్రో స్టేషన్ నుంచి తమ గమ్యస్థానానికి చేరుకోవడానికి రాపిడో బైక్‌లు, ఆటోలను విస్తృతంగా వినియోగిస్తున్నా రని తేలింది. అంతేకాకుండా, రాపిడో యాప్ ద్వారా రోజుకు దాదాపు 30,000 మెట్రో టికెట్లు బుక్ అవుతున్నాయి. ఇది నగరంలో సమగ్ర పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్‌పై ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తిని చూపిస్తోంది. రాపిడో కేవలం ఒక యాప్ మాత్రమే కాదు, హైదరాబాద్ ప్రజా రవాణా వ్యవస్థలో ఒక కీలక భాగమైపోయింది. రాపిడో సహ వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి మాట్లాడుతూ, నగర రవాణా వ్యవస్థ సజావుగా పనిచేయాలంటే ప్రయాణం సులభంగా, నిరంతరంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో ప్రయాణికులు మెట్రో ప్రయాణాన్ని రాపిడో బైక్‌లు, ఆటోలతో కలిపి వేగంగా, సమయపాలనతో ప్రయాణిస్తున్నారని చెప్పారు. ఒకే ప్లాట్‌ఫామ్ ద్వారా బహుళ రవాణా విధానాలను సులభంగా వినియోగించుకునేలా చేయడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో మొత్తం కలిపి రోజుకు 10 లక్షలకు పైగా రాపిడో రైడ్లు నమోదవుతున్నాయట. దీంతో నగర పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ నెట్‌వర్క్‌కు మద్దతు ఇస్తున్న ప్రముఖ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో రాపిడో ఒకటిగా నిలుస్తోంది. ప్రయాణికులకు సౌకర్యం, సమయ ఆదా ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. ఇకపై ప్రయాణాన్ని ప్లాన్ చేయడానికి వేర్వేరు యాప్‌లను ఉపయోగించాల్సిన అవసరం లేకుండా, ఒకే యాప్‌లో టికెట్ బుకింగ్‌తో పాటు రైడ్ సదుపాయం అందుబాటులో ఉండటం మెట్రో ప్రయాణాన్ని మరింత అలవాటుగా మారుస్తోంది. దీనికి అనుగుణంగా రోజువారీ వినియోగ ధోరణులు కూడా మారుతున్నాయి. హైదరాబాద్‌లో జరిగే మొత్తం రాపిడో రైడ్లలో దాదాపు సగం రైడ్లు కార్యాలయాలు, కళాశాలల పీక్ అవర్స్‌లోనే జరుగుతున్నాయి. ఇది రాపిడో సేవలు సాధారణ రవాణా కంటే రోజువారీ ప్రయాణానికి అవసరమైన మౌలిక వసతులుగా మారుతు న్నాయని సూచిస్తోంది. భవిష్యత్తులో హైదరాబాద్ మెట్రో విస్తరిస్తున్న నేపథ్యంలో రాపిడో నగరంలోని ఇళ్లు, వీధులు, మెట్రో స్టేషన్లను కలిపే కీలక కనెక్టివిటీ లేయర్‌గా మరింత ప్రాధాన్యం పొందే అవకాశముంది.

# మెజారిటీ మంత్రులకు ఉద్వాసన..

## ఈ ఐదుగురికి ఛాన్స్..

విజయవాడ: రాజకీయాలు అన్నాక రకరకాల రూమర్లు వస్తుంటాయి. ముఖ్యంగా సర్వే సంస్థలు కొన్ని అంచనాలు వెల్లడిస్తుంటాయి.. అయితే అలా ఫలితాలు విడుదల చేసిన సర్వే సంస్థల విశ్వసనీయత బట్టి అవి ఆధారపడి ఉంటాయి. నమ్మాలా వద్దా అనేది ఎదుటి వ్యక్తి నమ్మకం బట్టి ఉంటుంది. అయితే తాజాగా సర్వేలు నిర్వహించే రైజ్ సంస్థ నిర్వాహకుడు ప్రవీణ్ పుల్లట రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగాదికి కానీ.. తరువాత కానీ మంత్రివర్గ విస్తరణ ఖాయమని చెబుతున్నారు. రాష్ట్ర మంత్రివర్గంలోకి ఓ ఐదుగురిని తీసుకోవడం ఖాయమని చెప్పుకొస్తున్నారు. ఆయన పేరుతో సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టారు. విపరీతంగా వైరల్ అవుతుంది. 2024 జూన్ 4న ఫలితాలు వచ్చాయి. అదే నెల 12న ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఓ 24 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ఒక మంత్రి పదవిని ఖాళీగా ఉంచారు. పవన్ కళ్యాణ్ కీలకమైన నాలుగు శాఖలకు మంత్రి బాధ్యతలు తీసుకోవడంతో పాటు డిప్యూటీ సీఎం హోదా కూడా తీసుకున్నారు.. అయితే ఖాళీగా ఉన్న మంత్రి పదవి ఎమ్మెల్సీ నాగబాబుతో భర్తీ చేయనున్నారు. అదే సమయంలో కొత్తగా ఓ ఐదుగురిని మంత్రివర్గంలోకి తీసుకోనున్నారు. ప్రవీణ్ పుల్లట ఇదే విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ బెందాళం అశోక్, పల్లా శ్రీనివాస్, కొణతాల రామకృష్ణ, మద్దిపాటి వెంకటరాజు, వేమిరెడ్డి లను రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకుంటారని డాక్టర్ ప్రవీణ్ పుల్లట వెల్లడించారు. ఇందులో శ్రీకాకుళం జిల్లాకు చెందిన బెందా ళం అశోక్ ఇచ్చాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుసగా మూడుసార్లు గెలిచారు. సౌమ్యుడుగా పేరు ఉంది. ఈసారి ఆయనకు చాన్స్ ఇస్తారని తెలుస్తోంది. ఒకవైపు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ ను మంత్రివర్గంలోకి తీసుకుంటారని సమాచారం. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచారు శ్రీనివాస్. మంత్రివర్గంలోకి తీసుకుంటారని భావించిన చివరి నిమిషంలో రాష్ట్ర అధ్యక్ష పదవి అప్పగించారు. విస్తరణలో ఆయనకు తప్పకుండా ఛాన్స్ ఇస్తారని ప్రవీణ్ పుల్లట చెబుతున్నారు. అనకాపల్లి జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు సైతం ఛాన్స్ ఉండనుంది. ఇప్పటికీ ఆయన సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందారు. గతంలో మంత్రి పదవి చేపట్టారు. మరోవైపు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు ఛాన్స్ ఇస్తారని చెబుతున్నారు. ఆయన చంద్రబాబుతో పాటు లోకేష్ కు సన్నిహితుడు. పార్టీకి విలువైన సేవలు అందించారు. మరోవైపు నెల్లూరు జిల్లా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ఛాన్స్ తప్పకుండా దక్కుతుందని చెబుతున్నారు. ఆమె భర్త వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు. ఎన్నికలకు ముందు తన భార్యతో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. తెలుగుదేశం పార్టీలో చేరారు. అప్పట్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు ఆమెను మంత్రివర్గంలోకి తీసుకుంటారని ప్రవీణ్ పుల్లట చెప్పుకొస్తున్నారు. గతంలో ఎన్నికలకు ముందు టిడిపి కూటమికి అనుకూలమైన ఫలితాలు ఇచ్చారు ప్రవీణ్ పుల్లట. అవి నిజమని తేలాయి. అందుకే ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి ఆయన మాటలు.

# ఆస్పత్రులలో ఏఐ సాయంతో వైద్య సేవలు




గుంటూరు: ఏపీ ప్రభుత్వం ఏఐ సాయంతో వైద్య సేవల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. 18 ప్రభుత్వాసుపత్రుల్లో సుమారు 40 పరికరాల ద్వారా పైలట్ ప్రాజెక్టు కింద సరికొత్త ఆవిష్కరణల ద్వారా వైద్య సేవల్లో కీలకమైన స్క్రీనింగ్, కన్ఫర్మేషన్ పరీక్షలు చేస్తున్నారు. ఈ మేరకు తక్కువ సమయంలో వ్యాధులు ఖరారు చేయడం, అత్యుత్తమ వైద్యం అందిచొచ్చని చెబుతున్నారు అధికారులు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏఐ సేవల్ని అందుబాటులోకి తీసుకురావాని నిర్ణయిం చారు. రాష్ట్రవ్యాప్తంగా 18 ప్రభుత్వ ఆస్పత్రుల్లో 18 స్టార్టప్ సంస్థలతో కలిసి వైద్య పరీక్షలు, ఇతర సేవల్ని ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఏఐ సేవలతో అతి తక్కువ సమయంలో వ్యాధి నిర్ధారణ, రోగులకు చికిత్స అందించే సమయం కూడా ఆదా అవుతుందంటున్నారు. విశాఖపట్నం, కాకినాడ, విజయవాడ, గుంటూరు, అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రులు.. పార్వతీపురం, రాజానగరం, సిద్ధార్థ మెడికల్ కాలేజీ, సత్తెనపల్లి ప్రాంతీయ ఆసుపత్రి, తెనాలిలోని జిల్లా ఆస్పత్రి, ఇతర చోట్ల పైలట్ ప్రాజెక్టు విధానంలో ఈ సేవల్ని ప్రారంభించారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ ద్వారా వీటి ఫలితాలను విశ్లేషించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు నివేదక ఇస్తామని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. వ్యాధుల్ని ప్రాథమిక పరీక్షలతో గుర్తించి.. తక్కువ సమయంలో మెరుగైన వైద్యసేవలు అందించొచ్చు. డాక్టర్లు, పేషెంట్ల మధ్య సంభాషణ రికార్డు చేస్తారు ఏఐ అప్లికేషన్ల సాయంతో పరీక్షలు చేసి ప్రాథమిక దశలోనే సమస్యల్ని గుర్తిస్తున్నారు. ఆయా ఆస్పత్రుల్లో క్యాన్సర్ గుర్తింపు, క్షయను గుర్తించడానికి, షుగర్, కిడ్నీ, థైరాయిడ్, రక్తపరీక్షలు కూడా ఏఐ ఆధారిత పరికరాలతో చేస్తున్నారు. గుండె సమస్యలు, ఐసీయూలో ఉన్నవారికి బీపీ, పల్స్, టెంపరేచర్, ఆరోగ్య పరిస్థితి పర్యవేక్షణ లాంటి మరికొన్ని చోట్లో అందుబాటులో ఉన్నాయి. ఏఐ సాయంతో ఏపీ ప్రభుత్వం వైద్య సేవల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు మంత్రి సత్యకుమార్. రాష్ట్రంలో ఎంపిక చేసిన 18 ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఒకేసారి 40 పరికరాల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారు. విశాఖపట్నంలో 'పింక్ సఖి శారీ వాక్' నిర్వహిం చారు.. క్యాన్సర్‌పై అవగాహన కలిగించడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ వాక్‌ను రాహుల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు బీచ్ రోడ్డులో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ వాక్‌కు సినీ నటి, లైఫ్ ఎగైన్ సంస్థ వ్యవస్థాపకు రాలు గౌతమి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ఈ అవగాహన ర్యాలీలో నగరానికి చెందిన మహిళలు భారీగా పాల్గొన్నారు.

# ఎకనామిక్ కారిడార్ రెడీ...

హైదరాబాద్, ,: హైదరాబాద్ నగరాన్ని మధ్య భారతదేశంతో కలిపే హైదరాబాద్-ఇండోర్ ఆర్థిక కారిడార్ పనులు తుది దశకు చేరుకున్నాయి. వచ్చే ఏడాది నాటికి ఈ రహదారి అందుబాటులోకి రానుంది. దీనివల్ల ప్రస్తుతం పట్టే 18 గంటల ప్రయాణ సమయం కేవలం 11 గంటలకు తగ్గుతుంది. తెలంగాణలో 100 కిలోమీటర్ల మేర సాగే ఈ రహదారి.. సంగారెడ్డి నుండి బోధన్ మీదుగా మహారాష్ట్రలోకి ప్రవేశిస్తుంది. పారిశ్రామిక నగరమైన ఇండోర్‌ను ఐటీ హబ్ హైదరాబాద్‌తో నేరుగా అనుసంధానించడం ద్వారా వాణిజ్య రంగానికి పెద్ద పీట వేయనున్నారు. నర్మదా నదిపై వంతెనలు, సొరంగాల నిర్మాణం పూర్తి కావస్తుండటంతో.. త్వరలోనే ఈ వేగవంతమైన ప్రయాణ సౌకర్యం ప్రజలకు అందుబాటులోకి రానుంది. హైదరాబాద్ నగరాన్ని మధ్య భారతదేశంలోని పారిశ్రామిక కేంద్రమైన ఇండోర్‌తో అనుసంధానించే హైదరాబాద్-ఇండోర్ ఆర్థిక కారిడార్ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. వచ్చే ఏడాది మొదటి భాగంలో.. అంటే  నాటికి ఈ రహదారి ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ భారీ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్ నుంచి ఇండోర్ వెళ్లడానికి పట్టే సమయం 18 గంటల నుంచి కేవలం 11 గంటలకు తగ్గుతుంది. అంటే దాదాపు 7 గంటల ప్రయాణ సమయం ఆదా అవుతుంది. ఈ 695 కిలోమీటర్ల పొడవైన రహదారి మహారాష్ట్రలోని నాందేడ్, అకోలా వంటి నగరాల మీదుగా సాగుతుంది. తెలంగాణలో ఈ రహదారి సుమారు 100 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. మన రాష్ట్రంలో బోధన్, ఎల్లారెడ్డి మీదుగా సంగారెడ్డికి చేరుకుని.. అక్కడి నుంచి జాతీయ రహదారి 65 ద్వారా హైదరాబాద్‌కు అనుసంధానమవుతుంది. హైదరాబాద్ నగరం ఇప్పటికే ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచ స్థాయి గుర్తింపు పొందింది. ఈ కొత్త ఆర్థిక కారిడార్ రాకతో నగరం మరింత వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ఇండోర్ నగరం ఉత్తర భారతదేశానికి ప్రధాన రవాణా కేంద్రంగా ఉంది. ఈ రహదారి ద్వారా హైదరాబాద్‌కు ఇండోర్‌తో నేరుగా సంబంధం ఏర్పడటం వల్ల వస్తువుల రవాణా సులభతరం అవుతుంది. ముఖ్యంగా ఫార్మా ఉత్పత్తులు, ఐటీ పరికరాలు, వ్యవసాయ ఉత్పత్తులను తక్కువ సమయంలో ఉత్తరాది రాష్ట్రాలకు చేరవేయవచ్చు. దీనివల్ల హైదరాబాద్ పరిసరాల్లో మరిన్ని గిడ్డంగులు (గోడౌన్లు), రవాణా కేంద్రాలు ఏర్పడతాయి. తెలంగాణలో ఈ కారిడార్ సంగారెడ్డి వద్ద ముగుస్తుంది. ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాంతీయ రింగ్ రోడ్డు



కూడా సంగారెడ్డి మీదుగానే వెళ్తుంది. దీనివల్ల ఈ ఆర్థిక కారిడార్ నుంచి వచ్చే వాహనాలు నగరం లోపలికి రాకుండానే ఇతర జిల్లాలకు వెళ్లే వెసులుబాటు కలుగుతుంది. ఇది నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడమే కాకుండా.. సంగారెడ్డి, బోధన్ వంటి ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగానికి భారీ ఊతం ఇస్తుంది.

ఈ రహదారి వెంబడి కొత్త పారిశ్రామిక మండలాలు ఏర్పడే అవకాశం ఉంది. తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాలైన బోధన్, ఎల్లారెడ్డి వంటి చోట్ల చిన్న తరహా పరిశ్రమలు స్థాపించడానికి పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతారు. వేగవంతమైన రవాణా సౌకర్యం ఉండటం వల్ల తయారీ రంగానికి కొత్త ప్రాణం పోసినట్లవుతుంది. హైదరాబాద్ నుంచి మహారాష్ట్రలోని నాందేడ్ గురుద్వారాకు వెళ్లే భక్తులకు.. అలాగే మధ్యప్రదేశ్ వెళ్లే పర్యాటకులకు ఈ రహదారి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. ప్రయాణ సమయం తగ్గడం వల్ల పర్యాటకుల రాకపోకలు పెరిగిపర్యాటక రంగం ద్వారా ఆదాయం లభిస్తుంది. చివరిగా.. ఈ ప్రాజెక్టులో భాగంగా మధ్యప్రదేశ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో నిర్మిస్తున్న భారీ సొరంగాలు.. నర్మదా నదిపై వంతెనల నిర్మాణం వల్ల పనులు కొంత ఆలస్యమయ్యాయి. అయినప్పటికీ.. 2026 నాటికి ఈ రహదారిని ప్రారంభించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

# గ్లోబల్ సిటీగా హైదరాబాద్

హైదరాబాద్: హైదరాబాద్.. ఈ పేరు కేవలం ఒక నగరానికి మాత్రమే పరిమితం కాదు. ఇది చరిత్ర, సంస్కృతి, ఆధునికత కలగలిసిన ఒక మహా సామ్రాజ్యం. ఒకప్పుడు మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ గా ఉన్న ఈ నగరం, 2007లో 'గ్రేటర్' గా అవతరించింది. ఇప్పుడు ఆ గ్రేటర్ సరిహద్దులను కూడా చెరిపేస్తూ, ఔటర్ రింగ్ రోడ్డు  వరకు విస్తరించి, దేశంలోనే అతిపెద్ద మెగా సిటీలలో ఒకటిగా అవతరించేందుకు సిద్ధమైంది. తెలంగాణ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన వార్డుల పునర్విభజన తుది గెజిట్ నోటిఫికేషన్, హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో ఒక చారిత్రక మైలురాయిగా నిలవనుంది. నిన్నటి వరకు 150 వార్డులకే పరిమితమైన జీహెచ్‌ఎంసీ పాలన, ఇప్పుడు రెండింతలై 300 వార్డులకు విస్తరించింది. పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ జారీ చేసిన తాజా ఉత్తర్వులతో నగర స్వరూపం పూర్తిగా మారిపోయింది. నగర శివార్లలోని 20 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయడంతో, ఈ విస్తరణ అనివార్యమైంది. అంకెల్లో ఈ మార్పును గమనిస్తే ఆశ్చర్యం కలగకమానదు. సుమారు 650 చదరపు కిలోమీటర్లు ఉన్న జీహెచ్‌ఎంసీ విస్తీర్ణం, తాజా విలీనంతో ఏకంగా 2,050 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. జనాభా పరంగా చూస్తే, 1.34 కోట్ల మంది ప్రజలు ఇప్పుడు ఒకే గొడుగు కిందకు, అంటే ఒకే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వచ్చారు. ఈ నిర్ణయంతో ఢిల్లీ, ముంబై వంటి మెట్రో నగరాల సరసన హైదరాబాద్ సగర్వంగా నిలబడనుంది. కేవలం భౌగోళిక విస్తరణ మాత్రమే ప్రభుత్వ లక్ష్యం కాదు. దీని వెనుక తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్  అనే బృహత్తర ప్రణాళిక ఉంది. ఓఆర్ఆర్ లోపల ఉన్న ప్రాంతమంతటినీ ఒకే యూనిట్‌గా మార్చడం ద్వారా ఏకీకృత పాలన, సమాన పన్నుల విధానం, మెరుగైన పౌర సేవలను అందించడమే దీని ఉద్దేశం. రాబోయే 2026-27 జాతీయ జనాభా గణనను దృష్టిలో ఉంచుకుని, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా అంటే డిసెంబర్ 31 రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రక్రియను మెరుపు వేగంతో పూర్తి చేసింది. దీనివల్ల భవిష్యత్తులో కేంద్రం నుంచి వచ్చే నిధులు, గ్రాంట్లు భారీగా పెరిగే అవకాశం ఉంది. డిసెంబర్ 9న విడుదలైన ముసాయిదాపై ప్రజల నుంచి వెల్లువెత్తిన స్పందన, నగర పౌరుల చైతన్యానికి నిదర్శనం. రికార్డు స్థాయిలో 5,945 అభ్యంతరాలు రాగా, ప్రభుత్వం



వాటిని సానుకూలంగా పరిశీలించింది. ఫలితంగా 30కి పైగా వార్డుల పేర్లు మారాయి. స్థానిక ప్రజల మనోభావాలకు అనుగుణంగా బాగ్ అంబర్‌పేట్, వనస్థలిపురం, మోండా మార్కెట్ తదితర చారిత్రక పేర్లను తిరిగి ఖరారు చేశారు. అలాగే నాలాలు, ప్రధాన రహదారులనే సరిహద్దులుగా మార్చుతూ, పాలనా సౌలభ్యం కోసం వార్డుల భౌగోళిక స్వరూపాన్ని సవరించారు. ఇంతటి భారీ ప్రక్రియలో రాజకీయ విమర్శలు సహజం. ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎంలు ఈ విభజనను తమకు అనుకూలంగా ఓటర్లను విభజించుకోవడమేనని విమర్శించాయి. ఈ వ్యవహారం హైకోర్టు మెట్లెక్కినప్పటికీ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 జిఉ ప్రకారం ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని న్యాయస్థానం స్పష్టం చేయడంతో ప్రభుత్వానికి లైన్ క్లియర్ అయ్యింది. ఇది ప్రభుత్వానికి లభించిన నైతిక, న్యాయపరమైన విజయంగా భావించవచ్చు. నగరం విస్తరించినంత మాత్రాన సరిపోదు, పాలన ప్రజల ముంగిట ఉండాలి. 300 వార్డులను సమర్థవంతంగా నిర్వహించడం ఇప్పుడు ప్రభుత్వం ముందున్న అతిపెద్ద సవాలు. దీనికోసం ప్రస్తుతం ఉన్న 6 జోన్లను 12కి, 30 సర్కిళ్లను 60కి పెంచే యోచనలో ప్రభుత్వం ఉంది. అంటే ప్రతి 5 వార్డులకు ఒక సర్కిల్ ఆఫీస్ ఉండేలా ప్రణాళిక రచిస్తున్నారు. ఇది అమలైతే, పౌర సమస్యల పరిష్కారంలో జాప్యం తగ్గి, జవాబుదారీతనం పెరుగుతుంది.

# SAMANTHA – America's Favourite Telugu Heroine!



Samantha Ruth Prabhu has once again proved why she remains one of the most bankable stars among overseas audiences. Her latest film, Maa Inti Bangaram, is all set to enter the prestigious $1 million club in North America by , adding yet another milestone to her already impressive track record. With this achievement, Samantha will have an incredible 17 films that have crossed the million-dollar mark in the region. The remarkable list includes blockbusters such as Dookudu, Eega, Seethamma Vakitlo Sirimalle Chettu, Attarintiki Daredi, Manam, S/O Satyamurthy, Theri, 24, Brahmotsavam, A Aa, Janatha Garage, Mersal, Rangasthalam, Mahanati, Oh! Baby, and Kushi. What makes the success of Maa Inti Bangaram even more special is that Samantha has carried the film largely on her shoulders. The actress has earned widespread appreciation for her intense performance, screen presence, and action-packed avatar. Audiences have particularly praised the way she embraced a challenging role and delivered it with conviction.

The film's strong performance in overseas once again highlights Samantha's enduring popularity among Telugu and Indian cinema audiences in North America. Despite changing trends, personal issues, health scares, and growing competition, her ability to attract viewers to theatres remains largely unaffected. As Maa Inti Bangaram marches towards the million-dollar milestone, the success serves as another reminder that Samantha's star power is very much intact. More importantly, it reflects the immense affection audiences continue to have for the actress and her choice of content-driven cinema.

# Makers Go All Out For Chennai Love Story Music




The promotional campaign of Chennai Love Story is emerging as one of the most exciting and innovative marketing drives in recent Telugu cinema. Producers SKN and Sai Rajesh are leaving no stone unturned to ensure every song from the film reaches the widest possible audience. After the phenomenal response to "Guruthundha" and "Vadhalane," the makers are now gearing up to launch the third single, "Jigithara," through a massive musical festival in Tirupati today. What makes this event special is the scale at which it is being planned. Nearly a month before the film's release, the team is organizing a celebration that resembles a grand pre-release event. Such confidence reflects the tremendous belief SKN and Sai Rajesh have in the film's music. Their strategy of creating a dedicated event for every song is generating exceptional buzz and helping the soundtrack become a talking point among audiences. At the heart of this musical success is Melody Brahma Mani Sharma. The veteran composer has delivered back-to-back melodies that have struck a chord with listeners across all age groups. "Guruthundha" and "Vadhalane" continue to dominate playlists, while expectations are soaring for "Jigithara." Music lovers are confident that Mani Sharma has another chartbuster ready to mesmerize audiences. With every promotional material creating excitement and every song becoming a sensation, Chennai Love Story is steadily building blockbuster-level hype. The SKN-Sai Rajesh combination has once again demonstrated its ability to connect with audiences through emotion and music. Team is planning for grand release on July 25, and all signs point towards a memorable musical blockbuster.

# Dhanush & Mrunal: Breakup Without Relationship?





Dhanush is one of the superstars of Indian cinema. He recently came up with the film Kara and is also already occupied with a few other movies. Interestingly, he is back in the news but not for any film-related stuff. There have been speculations for quite some time in the media about him dating actress Mrunal Thakur. Now, the latest speculation is that the couple broke up. Interestingly, Mrunal has openly stated in the past that they are not dating and are only good friends. Meanwhile, the latest news reports say the couple broke up, and there is no clarity on where these rumors are originating. Bollywood is constantly gossiping about their relationship, but some say that a section of the media has done this intentionally. At the beginning, media outlets in the Hindi film industry aggressively circulated the news that both actors were dating, and even after they condemned it, they did not stop; they continued to spread the same. Many say that this dating and breakup is certainly a creation of one section of the media, but there is no clarity about its purpose. However, having said and done, with time, it has been proved that Mrunal and Dhanush are never in a relationship but all that happened in between is a media gimmick.

# Telugu Girl's Dream Debut In Sukumar, Bunny Vas Film

*Telugu cinema is set to witness an interesting collaboration as director Sukumar and producer Bunny Vas join forces for a new film starring Priyadarshi. The project is being jointly backed by Sukumar Writings and Bunny Vas Works, generating strong buzz in industry circles. This film is all set to begin with a pooja ceremony on June 25th. Helmed by young director Vamsi Reddy, the film is based on a Telangana family backdrop and promises a rooted yet entertaining narrative. Now, the makers get the casting perfect by bringing pure Telugu girl. Popular folk dancer Naga Durga will be playing female lead in the film With her massive digital popularity and folk music fame, she is stepping into films with this debut venture, adding freshness to the cast.*



# *Actress Kayadu Lohar announces break from social media*

Actress Kayadu Lohar has announced that she is taking a break from social media. The young actress, who recently gained significant attention with her Tamil films, is also making her mark in Telugu cinema. Kayadu was recently seen in Vishwak Sen's "Funky" and is currently working on "The Paradise," where she stars opposite Nani. With her popularity on the rise, the actress surprised fans by revealing that she would be stepping away from social media for a while. Sharing a heartfelt note, Kayadu said she felt the need to slow down and disconnect from the online world. She explained that just as the body needs rest, the mind also requires time to recharge and find balance. The actress thanked her fans for their constant support, encouragement, and kindness. She said their messages and love have meant a great deal to her throughout her journey. While Kayadu will be inactive on social media, she assured fans that any important updates regarding her projects and career will continue to be shared through her team on the account. She concluded her message by wishing everyone peace, happiness, and kindness.



Printed by Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, Printed at and Published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY.